క్లుప్తంగా

చెత్త బయటపడేస్తే జరిమానా విధిస్తాం


అవగాహన కల్పిస్తున్న అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ: బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడేసిన వారికి చట్ట ప్రకారం జరిమానా విధిస్తామని స్వచ్ఛభారత్ మిషన్ అధికారులు అన్నారు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 17వ డివిజన్ సంతోష్‌నగర్ ఏరియాలో నగరపాలక సంస్థ అధికారులతో కలిసి శనివారం ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంట్లో చెత్తను తడి, పొడిగా వేరు చేసి బయట వేయకుండా మున్సిపాలిటి చెత్తట్రాలీ ఆటోలకు అందజేయాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ అధికారులు శివకృష్ణ, కరుణాకర్, మహేందర్, శానిటరీ సూపర్‌వైజర్ సారయ్య, వార్డు ఆఫీసర్ సాహిత, ఆర్పీలు నాగమణి, రామ పాల్గొన్నారు.

గోశాలలో స్వచ్ఛభారత్



ధర్మారం: ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలోని గోశాలలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గోశాలలోని ఆవులకు గ్రాసం అందించారు. గోశాల పరిసరాలు, ఆలయం ఆవరణం శుభ్రం చేశారు. ముఖ్య అతిథిగా బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువల తిరుపతి, నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొమ్ము రాంబాబు, జిల్లా కార్యదర్శి సాంబారు కళావతి, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, దొనికెల నవీన్, ఓరుగంటి చంద్రశేఖర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అలరించిన ఫ్లవర్స్ డే వేడుకలు



కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ లీలావతి కాల్వ రాంచంద్రారెడ్డి నిలయంలో వేదవ్యాస హైస్కూల్ విద్యార్థులు శనివారం ఫ్లవర్స్ డే వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్ సదయ్య, పీడీ దివాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని నీరుకుల్లలో సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోటరిగి రమేశ్ మాట్లాడుతూ గ్రామ రైతులకు యూరియా కావాలని ఎమ్మెల్యే విజయరమణారావుకు తెలపగా వెంటనే స్పందించి లారీ లోడ్‌ను పంపించగా పంపిణీ చేశామన్నారు. రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు అభినందన



ఓదెల: మండలంలోని పొత్కపల్లి హైస్కూల్ విద్యార్థులు ఆళ్ల శరణ్యరెడ్డి, ఉడుత శ్రీవల్లి కబడ్డీ పోటీల్లో సబ్ జూనియర్ బాలికల విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ అభినందించారు. 25 నుంచి 28వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో వీరు పాల్గొంటారని హెచ్‌ఎం బి.సాంబయ్య తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, భద్రయ్య, అమృతకిశోర్, రఘుపతి, రామకృష్ణ, షబానా, రవి, పద్మావతి, శ్రీనివాస్, హరికృష్ణ, సంజీవ్ పాల్గొన్నారు.

రాష్ట్రీయ అవార్డుకు ప్రమీల ఎంపిక



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల నగేశ్ (ఎన్‌ఐఎఫ్‌ఏఏ) నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ అండ్ యాక్టివిటీస్–2025కు గాను రాష్ట్ర అవార్డుకు ఎంపికైందని ఫౌండర్ చైర్మన్ ప్రిత్పాల్‌సింగ్ ఉత్తర్వులు విడుదల చేశారు. న్యూఢిల్లీలో 21న జరగనున్న కార్యక్రమంలో అవార్డు అందించనున్నారు.


మంథని: బతుకమ్మలతో టీచర్లు, విద్యార్థులు


సుల్తానాబాద్‌రూరల్: మోడల్ స్కూల్‌లో..


సుల్తానాబాద్‌లో..

ముందస్తు బతుకమ్మ సంబరాలు

మంథని/సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్/ఎలిగేడు/ఫెర్టిలైజర్‌సిటీ/ఓదెల /జూలపల్లి/పాలకుర్తి/ముత్తారం/కాల్వశ్రీరాంపూర్/రామగిరి/ధర్మారం: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను పాఠశాలల ఆవరణలో ఒక్కచోట పెట్టి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు.


ధర్మారం: విద్యార్థులతో కలిసి బతుకమ్మ పేర్చుతున్న రమాదేవి


ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లి పాఠశాలలో..


జూలపల్లి: కుమ్మరికుంట ప్రభుత్వ పాఠశాలలో..


ముత్తారం కస్తూర్బాలో..


ఓదెల: పిట్టలఎల్లయ్యపల్లెలో..


ఎలిగేడు: ధూళికట్ట పాఠశాలలో..


పాలకుర్తి: వేడుకల్లో టీచర్లు, విద్యార్థులు



రామగిరి: బతుకమ్మతో విద్యార్థులు


కాల్వశ్రీరాంపూర్‌లో బతుకమ్మ సంబరాలు

క్రీడలకు పుట్టినిల్లు సుల్తానాబాద్

సుల్తానాబాద్: క్రీడలు, క్రీడాకారులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ కబడ్డీ, వాలీబాల్, ఖోఖో బాలుర జట్ల ముగింపు సమావేశానికి ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు స్మారకార్థం రాష్ట్రస్థాయి పోటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లు అని, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు సుల్తానాబాద్‌లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. డీఈవో మాధవి, డీవైఎస్‌వో సురేశ్, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ లక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, మున్సిపల్ కమిషనర్ రమేశ్, ఎంఈవో రాజయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు పన్నాల రాములు, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి తిరుపతి, చిలుక సతీశ్, అబ్బయ్యగౌడ్, కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్, ప్రణయ్ పాల్గొన్నారు.


క్రీడాకారులతో ఎమ్మెల్యే విజయరమణారావు

సంక్షిప్త వార్తలు

• కిరాయి పెంపును ఉపసంహరించుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికుల కుటుంబాల శుభకార్యాలు నిర్వహించడానికి ఆర్జీ–2ఏరియా యైటింక్లయిన్‌కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ఒకేసారి రూ.15వేల కిరాయి పెంచడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని టీబీజీకేఎస్ ఆర్జీ–2వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గతంలో కేవలం రూ.558 ఉండగా మూడు రోజుల క్రితం ఆర్జీ–2ఏరియా యజమాన్యం ఏకంగా రూ.15వేలు పెంచుతూ నిర్ణయించినట్లు ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గ చర్యని పేర్కొన్నారు.

• బకాయి బిల్లులు చెల్లించాలి

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ హాస్టళ్లకు మాంసం, కూరగాయలు సరఫరా చేసే వారికి ఐదునెలల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని సరఫరా చేసే కాంట్రాక్టర్ సంఘం నాయకుడు కొంకటి లింగమూర్తి కోరారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. బిల్లులు చెల్లించకపోతే సెలవుల అనంతరం సరుకుల సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

• ఆర్థిక చేయూత

జ్యోతినగర్: కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చదువుల తల్లి సిరి ఆరోగ్యానికి మేమున్నామంటూ దాతలు ముందుకువచ్చారు. ఎన్టీపీసీ రామగుండం జంగాలపల్లెలోని కూనారపు పోశం–వెంకటలక్ష్మీ దంపతుల కుమార్తె సిరి అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న కృష్ణానగర్‌కు చెందిన వారాహి ఆటో మోటివ్స్, విజన్ టెక్నాలజీ నిర్వాహకులు వేణుమాధవ్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి రూ.10వేల చెక్కును శనివారం సిరి తండ్రికి అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న చదువుల తల్లికి దాతలు సాయం అందించాలని కోరారు.

• పెన్షన్లు పెంచాలని వినతి

సుల్తానాబాద్‌రూరల్: దివ్యాంగ, ఆసరా పెన్షన్లు పెంచి ఇవ్వాలని మండలంలోని రేగడిమద్దికుంటలో పంచాయతీ కార్యదర్శికి శనివారం దివ్యాంగులు వినతిపత్రం అందించారు. మండల దివ్యాంగుల సంఘం ఇన్‌చార్జి రఘుపతి, కుమారస్వామి, శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, శంకరయ్య ఉన్నారు.

• బేగంపేటకు ఫ్రీజర్ అందించండి

రామగిరి: మండలంలోని బేగంపేటకు ఫ్రీజర్ అందించాలని శనివారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును స్థానిక కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ కోరారు. హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్‌లో కలిసి వినతిపత్రం అందించారు. గ్రామంలో ఫ్రీజర్ అందుబాటులో ఉండేలా చూడాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు శివ తెలిపారు.

• కాంట్రాక్టు కార్మికులకు ముందస్తుగా వేతనాలు చెల్లించాలి

రామగిరి: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ముందస్తుగా వేతనాలు చెల్లించాలని ఐఎన్‌టీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు ఉడుత శంకర్, జిల్లా కార్యదర్శి కిరణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్జీ–3 ఎస్‌వోటూ జీఎం ఎం.రాంమోహన్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు.

• ఎమ్మెల్సీకి మాతృవియోగం

సుల్తానాబాద్: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు తల్లి తానిపర్తి ప్రేమలత శుక్రవారం రాత్రి మృతి చెందారు. సమాచారం అందుకున్న సుల్తానాబాద్ మాజీ సర్పంచ్‌లు హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ భానుప్రసాద్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. వారి తల్లి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సోమవారం హైదరాబాద్‌లో ప్రేమలత అంత్యక్రియలు జరగనున్నాయి. మాజీ సర్పంచులు జూపల్లి రాజేశ్వర్‌రావు, బల్మూరి వెంకటరమణారావు, నామిని రాజిరెడ్డి, గుండ మురళి, అరుకుటి ఫకీర్‌యాదవ్, బుచ్చిరెడ్డి, ఎర్రబెల్లి పురుషోత్తంరావు ఉన్నారు.

• ధ్యానంతో ఏకాగ్రత

ఓదెల: ధ్యానంతో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని ఓదెల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చకిలం అమరేందర్ అన్నారు. ఓదెల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు హెల్ప్ ప్రోగ్రాం కింద శనివారం ధ్యానం కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ పైండ్ల శంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

• యువకుడికి కత్తిపోట్లు

గోదావరిఖని: స్థానిక కృష్ణానగర్‌కు చెందిన కుమారస్వామిపై అదే ప్రాంతానికి వేణు అనే వ్యక్తి కత్తితో దాడికి దిగినట్లు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శనివారం కుటుంబ వివాదం కారణంగా కత్తితో దాడి చేయడంతో అసలు వ్యక్తి భాస్కర్ పక్కకు తప్పుకోగా మధ్యవర్తిగా వచ్చిన కుమారస్వామికి కత్తిపోట్లు తగిలాయన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామన్నారు. కత్తితో పొడవడంతో కుమారస్వామి పొత్తికడుపులో గాయాలయ్యాయి. ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

• ప్రభుత్వ విద్యార్థులకు నవోదయ పుస్తకాల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఊశన్నపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏగోలపు కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సదయ్య శనివారం నవోదయ పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు సురేశ్ తదితరులు ఉన్నారు.

• రొంపికుంటలో ఉచిత వైద్య శిబిరం

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంటలో ఎన్టీపీసీ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య బృందం పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అధికారులు చందన్‌కుమార్, సికిందర్, వేముగంటి యుగేందర్‌రావు, మాజీ సర్పంచ్ రవీందర్, వైద్యులు. తదితరులు పాల్గొన్నారు.

22న జిల్లాస్థాయి చదరంగం పోటీలు

ఎలిగేడు: పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య, పడాల నాగరాజు ఆధ్వర్యంలో 22న జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో జిల్లాస్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు చదరంగ సమాఖ్య మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీశ్‌బాబు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 22న ఉదయం 9గంటలకు రూ.100 ఎంట్రీ ఫీజుతో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీల్లో గెలుపొందిన మొదటి 8మంది క్రీడాకారులకు రూ.6వేల నగదు బహుమతితో పోటీల్లో పాల్గొన్న ప్రతీ క్రీడాకారునికి సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 94943 64360 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

కాంట్రాక్టు కార్మికులకు అడ్వాన్స్ చెల్లించండి

రామగిరి: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు దసరా పండుగ సందర్భంగా 75శాతం అడ్వాన్స్‌గా ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కోరారు. ఆర్జీ–3 ఎస్‌వోటూ జీఎం ఎం.రాంమోహన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రవి, వెంకటేశ్ ఉన్నారు.

పనివేళల్లో రక్షణ దుస్తులు ధరించాలి


యైటింక్లయిన్‌కాలనీ: పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో తప్పనిసరిగా రక్షణ దుస్తులు దరించాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి సూచించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం యైటింక్లయిన్‌కాలనీ, పోతన కాలనీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు అల్లూరు గ్రామంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. కార్మికులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మెడికల్ ఆఫీసర్ దీవెన, దంత వైద్యులు శ్రావణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఈఈ మధుకర్, శానిటరీ సూపర్‌వైజర్ సారయ్య, డబ్ల్యూటీ సాహిత్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడల్లో దీప్తి ప్రతిభ



జూలపల్లి: సుల్తానాబాద్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి క్రీడల్లో జూలపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కోడూరి దీప్తి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికై ంది. వాలీబాల్, ఖోఖో క్రీడల్లో అండర్–14 బాలికల విభాగంలో ప్రతిభ కనబర్చిన దీప్తిని ఎంఈవో సరస్వతి, పీఈటీ శ్రీనివాస్ అభినందించారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి


క్రీడాకారులతో ఎస్సై మధుకర్, మాజీ ప్రజాప్రతినిధులు

ఎలిగేడు: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎలిగేడు ఎస్సై మధుకర్ అన్నారు. మండలంలోని ధూళికట్టలో శనివారం మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు మహేందర్, హైదరాబాద్ సుజికి మోటార్స్ అందించిన టీషర్టులను ఎస్సై చేతుల మీదుగా అందజేశారు. మాజీ సర్పంచ్ బాలుసాని పర్శరాములుగౌడ్, మాజీ ఎంపీటీసీ గొల్లె భూమేశ్, యువజన అవార్డు గ్రహీత కొండ రవియాదవ్, ఆర్గనైజర్లు రంగు శ్యాంగౌడ్, మనోజ్, విష్ణు, అంపైర్లు మేర్గు రాజు, మల్లన్న, హరీశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

రామగుండం: పట్టణంలోని ప్రధాన రహదారిలో అత్యధిక నాణ్యతతో నిర్మిస్తున్న ఓపెన్ డ్రైనేజీకి పైకప్పు నిర్మించి తమ వ్యాపారాల కొనసాగింపుకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని పట్టణ వ్యాపారులు కోరుతున్నారు. కార్పొరేషన్ కమిషనర్ స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి డ్రైనేజీలపై సిమెంట్ పైకప్పు ఏర్పాటు చేసి వ్యాపార వర్గాలకు సహకరించాలని విన్నవించారు.



వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

దీపావళి బోనస్ రూ.1.10లక్షలు చెల్లించాలి


మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని: దీపావళి పండుగ సందర్భంగా బొగ్గు గని కార్మికులకు పీఎల్‌ఆర్ బోనస్ రూ.1.10లక్షలు చెల్లించాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 15ఏళ్లగా దీపావళి బోనస్ పెరుగుదల రూ.3వేల నుంచి రూ.8,750కు మించలేదన్నారు. కార్మికుల శ్రమ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈసారి కనీస పెరుగుదల రూ.16,250 ఉండాలన్నారు. జాతీయ కార్మిక సంఘాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. కోల్ ఇండియా యాజమాన్యంతో జరిగే చర్చలలో జాతీయ కార్మిక సంఘాలు బోనస్ పెరుగుదలకు కృషి చేయాలన్నారు. గని కార్మికుల ఆర్థిక ప్రయోజనాలు, రక్షణ, సంక్షేమం కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. బోనస్ పెంచకుంటే కోల్ ఇండియా యాజమాన్యానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

రేపటి నుంచి రైళ్లలో వాటర్ బాటిల్ ధర తగ్గింపు

రామగుండం: రైళ్లలో విక్రయించే వాటర్ బాటిల్ ధర తగ్గిస్తూ ఇండియన్ రైల్వే క్యాటరింగ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ఈనెల 22వ తేదీ నుంచి తగ్గింపు ధర అమలులోకి వస్తుందని పేర్కొంది. ప్రస్తుతం రైల్ నీర్ పేరుతో రైళ్లలో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.15 నుంచి రూ.14కు తగ్గించగా, అర్థలీటర్ బాటిల్ రూ.10 నుంచి రూ.9కి తగ్గిస్తున్నట్లు పేర్కొంది. ఐఆర్‌సీటీసీ ప్రత్యేకంగా విక్రయించే రైల్ నీర్ అత్యధిక నాణ్యమైన ప్రమాణాలతో కూడినదిగా వివరించింది.



రైల్ నీర్ వాటర్ బాటిల్ నమూనా చిత్రం

సింగిల్‌యూజ్ డిస్పోజల్ గ్లాసుల వినియోగం నిషిద్ధం

రామగుండం: సింగిల్‌యూజ్ డిస్పోజల్ గ్లాసుల వినియోగం నిషిద్ధమని, వాటిని వినియోగించే వ్యాపార సంస్థలపై శనివారం కార్పొరేషన్ శానిటేషన్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగానే రామగుండం పట్టణంలోని వైన్స్‌లో ఆకస్మిక సోదాలు చేశారు. కాగా 500 డిస్పోజల్ గ్లాసులు లభ్యం కావడంతో వాటిని స్వాధీనం చేసుకొని రూ.2వేల జరిమానా విధించారు. ఇక నుంచి వాటి స్థానంలో పేపర్ గ్లాసులు, గాజు గ్లాసులను వినియోగించాలని సూచించారు. సోదాల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, డివిజన్ శానిటరీ సూపర్‌వైజర్ అడప సోమేశ్‌కుమార్, వార్డు ఆఫీసర్ ఐలయ్య, ప్రణీత్, కైతోజు విజయ్‌కుమార్ ఉన్నారు.


స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ గ్లాసులు

పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రకాశ్‌రావు

సుల్తానాబాద్‌రూరల్: పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేస్తుందని ఏఎంసీ చైర్మన్ ప్రకాశ్‌రావు అన్నారు. సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కదంబాపూర్‌లో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయగా చైర్మన్ ప్రారంభించారు. పశువైద్యాధికారి రఘుపతిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు తిరుమల, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి మనోహర్, రైతులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఓదెల: మండలంలోని రూపునారాయణపేటకు చెందిన రాపర్తి రాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా అతని భార్య శిరీషకు స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు బిసగోని పర్శరాములుగౌడ్ ఆధ్వర్యంలో రూ.12,600 అందజేశారు. బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ గాజుల గణపతి, ఓదెల గ్రామశాఖ అధ్యక్షుడు పోలోజు రమేశ్, నాయకులు చర్లపల్లి సురేశ్‌గౌడ్, గడ్డం శ్యాం, సూత్రాల శ్రావణ్ పాల్గొన్నారు.

'మా భూమి మాకే కేటాయించాలి'

మంథని: సింగరేణి సంస్థ ఓసీపీ–2 విస్తరణలో భాగంగా మంథని మండలం బిట్టుపల్లి శివారులో తమకు కేటాయించిన 77 ఎకరాల 20 గుంటల భూమిని గ్రామాభివృద్ధికి అప్పగించాలని కోరుతూ రచ్చపల్లి గ్రామస్తులు శనివారం మంథని ఆర్డీవో సురేశ్‌కు వినతిపత్రం అందించారు. తమ గ్రామానికి చెందిన వారికి ఇంటి స్థలాల కేటాయింపు చేయాలన్నారు. వేరే గ్రామాలకు కేటాయించిన భూమిని తొలగించి మరో చోట కేటాయించాలని కోరారు. మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గుర్రం సదానందం, సింగనవేన నాగరాజు ఉన్నారు.


వినతిపత్రం ఇస్తున్న రచ్చపల్లి గ్రామస్తులు